# హత్యా!

[బావిచెంత బాదంచెట్టూ, పెరటిలోని చిట్టిపొదలుతప్ప మన్లో స్నేహితుడు వెదకినా దొరకడామెకు. తన దుఃఖం తన స్నేహితునికి చెపితే సగం తగ్గేమాట నిజమే. కానీ అట్టి లాభంపొందే అవకాశం యేదీ! కరగ్గా కరగ్గా హిమగిరులైనా తరుగుతై. కాని ఆకన్నీటి కాలువలెండడం యెట్లా?

పి. వి. నరసింహారావు

త్రిమ్ములచుట్టం తానై వస్తూపోతున్నాడు. కాలచక్రం తిరిగిపోతూంది. పగలు చీకటి, చీకటిపగలూ వద్దన్నావినవు. భావిప్రపంచం భాధలతోవుందని కల్లోకూడా కానలేదు రాణి. ఎప్పుడైనా జ్ఞాపకంవస్తే కొంచెం అన్నంతింటుందో లేదో కానీ మెలకువతో వున్న యిరువైగంటలూ, ఆపడకగదేమో! ఆమేమో! ఆ విచారంలోని కన్నీటిధార లేమో ఆమెకే తెలియాలి. హృదయావేదన యెక్కువౌతున్నకొద్దీ ప్రాణం తరుక్కుపోతోంది రాణికి. మధ్యాహ్నం అయినకొద్దీ మనస్సు మనస్సులోలేదు. యేడ్చియేడ్చి శోషిల్లింది రాణి.

ఎండుటాకుల గలగలలకి కిర్రుచెప్పులు తాళంవేస్తున్నాయి. ఎండలో తెచ్చినకోపం యింట్లో పెట్టడానికి తయ్యారయ్యాడు సింగరాజు. రాణి అతని మూడవభార్య. రాణి వుత్తరంఅంటే రాజు దక్షిణంఅంటాడు. ఎద్దూ యెనుబోతులను కట్టినబండికంటే అన్యాయం సింగరాజు సంసారం. పూర్వాచారాలు నిలబెట్టాలని చూస్తాడురాజు. వల్ల కాదంటుంది రాణి.

రెండుమూడుతక్కువగా అరవైనిండా యని చెప్పొచ్చు రాజుకి. చదువుకున్నపిల్ల అవడంచేత రాణిచేష్టలు, రాజు కోపాగ్నికి విసరుచున్న గాలుల్లాగుంటయ్. కొట్టీకొట్టీ చేతులు కందిపోయాయ్. దూరానున్న తల్లిదండ్రులు రాణికళ్ళల్లో కదుల్తూన్నారు.

తండ్రిప్రాణాల్ని రక్షించడానికి అమ్ముడయ్యింది రాజుకి. మనసార ప్రేమించిన కుమార్నికూడా విడిచేసింది. భావిప్రపంచం అంతా తనభాగ్యమే అనుకొంది. పాపం, పలుకరించే దిక్కుకూడా లేదు రాణికి.

రాజుకోపంతో 'రాణీ... రాణీ' బదులు లేదు. అంతా నిశ్శబ్దం. రాణిలో కోపం యేడ్పూ రెండూకలిసి పనిచేస్తున్నాయి. కానీ అబల. నిస్సహాయురాలు. ఏంచేస్తుంది! మళ్లీ రెండుదెబ్బలు గట్టిగా. (తీరనికోరికతో). రాజుసరసం రాణికిఫలితం... యేమిటి?... యేడ్పే. తిరిగి తన ఫారెస్టుకు వెళ్ళిపోతాడు రాజు.

రాజు ఫారెస్టు రేంజరు. అతనికిగల అనుమానం అపారం. ఫారెస్టుకు పదిఫర్లాంగుల్లో వుంది, అతని పూరిపాక. దిక్కులేని ఒంటరిల్లు దిగులుపడుతోంది. ప్రేమపాత్రుడుకుమార్‌ని కలిసికోవాలని అభిలషించిందిరాణి. అదెట్లా?

* * *

ఎక్కడని గుమ్మంలేదు. దిగనిమెట్లూ లేవు. ఎక్కడచూచినా 'నోవేకెన్సీ'. కష్టపడి పట్టా సంపాదించాడు B. A. ది. చిన్నతనంనుండీ ప్రేమిస్తున్న ప్రియురాలికి దూరమయ్యాడు. తండ్రి గడించిన పొలం పట్టాపాలయింది. ఉద్యోగంలేదొకప్రక్క. రాణి పైగలప్రేమతో క్రుంగుతున్నాడు మరోప్రక్క తిండిలేదింకోవైపు. మూడుసమస్యల్నీ తానొక్కడెట్లా యెదుర్కొంటాడు. ప్రాణం విసిగింది. అడవులపాలయ్యాడు కుమార్. తనకే తెలీదాసంగతి.

ఎంతదూరంనడిశాడో, యెన్నిరాత్రులు చూశాడో, యెచ్చటికి చేరాడో తనకే తెలీదు. వేడిసూర్యుడు దూరంగా పోతున్నాడు. దాహం అంటూంది నాలుక. జవాబియ్యలేదు. గట్టిగా అడుగుతోంది గద్దించి. మరికొంత నడిచాడు. దూరంగా బాదం చెట్టూ–దానిక్రింద బావిచూచాడు కుమార్. పాణాలులేచివచ్చాయి. తిన్నగా త్రోవపట్టాడు బావికి—త్రాడులేదు చేదడానికి—ఆశనిరాశ—యింట్లో యెవ్వరూలేరు యిల్లంతా వెదకాడు-హీనస్వరం-యెక్కడో—'యెవరండీ' డగ్గుత్తికతో—అంతా నిశ్శబ్దం—సమీపించాడు—తలెత్తిందిరాణి కలా అనుకొంది కండ్లుతుడుస్తూ—కొంచెం ఆలోచించి, నిజం తెల్సికొంది. లేని సంతోషంవచ్చింది.

కుమార్ చేతుల్లో తానెంతోసేపు—తనకే తెలీదు—కొన్నిగంటలు గడిచాయి. చిమ్మచీకట్లల్లుతున్నాయి.

గూటికిచేరాడు రాజు. చూడలేకపోయాడాఘట్టాన్ని, బొడ్లో చాకు చేతిలోకొచ్చింది. కుమార్—తరువాతరాణి—పిమ్మట తానూ, అంతా నిశ్శబ్దం.

యువ ప్రచురణాలు

ఒక్కొక్కటి పన్నెండణాలు

| | |
|---|---|
| పాపం! | 'చలం' |
| బ్రాహ్మణీకం | 'చలం' |
| మారుపేర్లు | కుటుంబరావు |
| బడదీదీ | శరత్ బాబు |
| తోకచుక్క | 'చక్రపాణి' |
| పాతమంగలి | 'చక్రపాణి' |

ఒక్కొక్కటి రూపాయ

| | |
|---|---|
| మంగమ్మ (నాటకం) | 'చక్రపాణి' |
| పతితకేశం (కావ్యం) | 'కవికోకిల' |

యువ బుక్ డిపో

43 ఆచారప్పన్ స్ట్రీటు మద్రాసు & తెనాలి